[illegible] - [illegible]పల్లి

[illegible]

కార్యదర్శి : బి. శ్రీ. శ్రీనివాసు
M.A B.Ed

[illegible] నెం. 1545/2016
[illegible] నెం. 48/2016

తేది 10/02/2016

శ్రీ... గుండెబోయిన రాజ్యలక్ష్మి
W/o గోపాల కృష్ణయ్య

విషయము :- G+1 భవనం ... కట్టడపు నిర్మాణమునకు అనుమతి
రిఫరెన్స్ :- గుండెబోయిన రాజ్యలక్ష్మి W/o గోపాల కృష్ణయ్య
అప్లికేషన్ ... 07/02/2016 ... తేదిగల అర్జీ.

ఆర్డరు :

1965 సం॥ర ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల చట్టములోని సెక్షన్ 212, 213ల క్రింద స్థలము ఆమోదము, కట్టుబడి అనుమతి / శ్రీమతి ... గుండెబోయిన రాజ్యలక్ష్మి W/o గోపాల కృష్ణయ్య ... గారికి ఈ దిగువ తెలుపబడిన షరతులతో నం. బిల్డింగు / మొదటి అంతస్తు కట్టుకొనుటకు / పునర్నిర్మాణము చేయుటకు ఉత్తర్వులు ఇవ్వడమైనది.

1. కట్టడము ఇంటు వెంట జతపరచిన ప్లానులో వివరింపబడిన ప్రకారము కొలతల ప్రకారము సహజమైన గట్టి నేల నుండి సరియైన పునాదితో కట్టవలెను.
2. ఇంటిలోని నేల బాగుగా గట్టిపరచిగాని, నాపరాళ్ళు పరచిగాని సమీపమునున్న పల్లపు రోడ్ మీది మట్టమునకు 0.5 మీటర్ల ఎత్తు చేయవలెను.
3. 2 మీటర్ల ఎత్తుకు మించని ప్రహారి గోడ తప్ప కట్టడములోని ఏ భాగమైనను వీధి అంచునకు 1.5 మీటర్ల లోపుగాని లేక వీధి అంచునకున్న బిల్డింగు లైనుకున్న మధ్య భాగంలోగాని కట్టరాదు. గేటు తలుపు వీధిలోనికి వొచ్చుకొని తిరిగి ఉండరాదు. ప్రతి బిల్డింగునకు వీధి మధ్యభాగమునుండి 6.5 మీటర్లకు తక్కువగాని దూరం ఉంచవలెను.
4. నివేశనము యొక్క మొత్తము విస్తీర్ణములో మూడవ వంతు కంటె తక్కువగాని స్థలము ఖాళీగా ఆకాశమునకు అగుపడునట్లు వదిలి పెట్టవలెను. కట్టడము వెనుక పట్టు నడుచు కట్టుబడునకు చెందిన జాగాలో ఒకవైపు నుండి దానికి ఎదురుగా వున్న రెండవ వైపునకు 3 మీటర్ల వెడల్పు ఖాళీగా ఉంచవలెను.
5. ఇంటి ఎత్తు అడుగు నేల నుండి గోలెము క్రిందవరకు 2.5 మీ॥ పై ఎత్తుకు తక్కువగా ఉండకూడదు.
6. గోడలకు తేమ ఎక్కకుండా చేయుటకై ఇంటినేల మట్టము పై 1/2 అడుగు పైన అన్ని గోడలకు నాపరాళ్ళ వరుస అడ్డముగా గోడ వెడల్పున ఉండవలెను లేక సిమెంటు మలామా చేయించవలెను.
7. నివాసయోగ్యమగు ప్రతి గది యొక్క (వెలుపలి గాలి తగులునట్టి ద్వారము యొక్కయు కప్పు గవాక్షములు గాని) ఇతర కిటికీల యొక్కయు మొత్తం విస్తీర్ణము అడుగు నేల విస్తీర్ణములో 8వ వంతునకు తక్కువ ఉండరాదు.
8. నివాసయోగ్యమగు ప్రతి గదియొక్క లోపలి విస్తీర్ణము 9 చ॥మీ లకు తక్కువ ఉండరాదు.
9. వంట, స్నానము చేయు గదులలో సరియైన పొగ గొట్టములు ఏర్పాటు చేయవలెను.